# LIET gets tier-1 NBA accreditation

KOPPARA GANDHI
VIZIANAGARAM



Lendi management with NBA accreditation

LENDI Institute of Engineering and Technology (LIET) has achieved a significant milestone by securing the coveted Tier-1 accreditation from the National Board of Accreditation (NBA) in engineering education. This recognition marks Lendi as one of the few engineering institutions in the region to receive Tier-1 status—a benchmark of quality recognized both nationally and internationally.

Tier-1 NBA accreditation is awarded only to autonomous institutions that meet rigorous quality standards and demonstrate continuous improvement across all facets of technical education.

Speaking on the occasion, P. Madhusudana Rao, Chairman of Lendi Institute, expressed pride in the institution's achievement and emphasized the importance of quality benchmarks in empowering students for global opportunities. P. Srinivasa Rao, Vice-Chairman, stated that this accreditation places Lendi in an elite league, opening doors for enhanced academic collaborations, global recognition, and improved career prospects for its students.

# 'లెండి'కి టైర్-1 ఎన్‌బిఎ అక్రిడిటేషన్

ప్రజాశక్తి- డెంకాడ

లెండి ఇంజినీరింగ్ కళాశాలలో గల మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ విభాగాలలోని ఇంజినీరింగ్ విద్యలో చూపించిన అత్యుత్తమ ప్రతిభకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ) నుంచి ప్రతిష్టాత్మక టైర్-1 అక్రిడిటేషన్‌ను పొందినట్లు సంస్థ ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గుర్తింపు ద్వారా లెండి ఒక ముఖ్యమైన మైలురాయిని దాటి ఈ ప్రాంతంలోని టైర్-1 ఎన్‌బిఎ సాధించిన అతి కొద్ది ఇంజనీరింగ్ విద్యా సంస్థలలో ఒకటిగా ఎదిగి, జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రతిష్టాత్మక అక్రిడిటేషన్ లెండి యొక్క విద్యా నైపుణ్యం, పరిశ్రమ-ఆధారిత పాఠ్యాంశాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, బలమైన ప్లేస్‌మెంట్ రికార్డు పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. సంస్థ చైర్మన్ పి.మధుసూదనరావు మాట్లాడుతూ ఈ గుర్తింపుతో మరింత బాధ్యతను పెంచిందన్నారు.

సాక్షి

# లెండికి ఎన్‌బీఏ టైర్-1 అక్రిడిటేషన్

**డెంకాడ:** మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్‌బీఏ ద్వారా ప్రతిష్టాత్మకమైన టైర్-1 అక్రిడిటేషన్ పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ వీవీ రామారెడ్డి తెలిపారు. ఈ గుర్తింపు పొందడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ నాణ్యతా విద్యాప్రమాణాలు పాటించిన సంస్థగా ఎదిగిందని వివరించారు. కళాశాల విద్యానైపుణ్యం , పరిశ్రమ ఆధారిత పాఠ్యాంశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, నాణ్యతాప్రమాణాలు తదితర అనేక అంశాల ఆధారంగా ఎన్‌బీఏ టైర్-1 గుర్తింపు వస్తుందని చెప్పారు. లెండి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ కళాశాల ప్రారంభం నుంచి ఎన్‌బీఏ టైర్ -1 వరకూ ఎదిగిన విధానాన్ని వివరించారు. గుర్తింపు రావడం పట్ల



**ఎన్‌బీఏ గుర్తింపునిచ్చిన టైర్-1 పత్రాలను చూపుతున్న లెండి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ రామారెడ్డి తదితరులు**

కళాశాల చైర్మన్ పి.మధుసూదనరావు,వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తమ్మినేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

30/05/2025 | Vijayanagaram(Mana Vizianagaram) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

# లెండికి ప్రతిష్టాత్మక టయర్-1 అక్రెడిటేషన్

- జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన కళాశాల
- ఇంజనీరింగ్ విద్యలో అత్యున్నత ప్రమాణాలకు దక్కిన గౌరవం
- హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం



డెంకాడ, మే29(ఆంధ్రప్రభ): లెండి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయిలో మరో అరుదైన గుర్తింపు లభించింది. మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యున్నత ప్రమాణాలతో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ (ఎన్ బి ఏ) నుంచి టయర్-1 అక్రెడిటేషన్ పొందింది. దీని పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. టయర్-1 గుర్తింపుతో ఈ కళాశాల ఒక మైలురాయిని దాటింది. ఇటువంటి గొప్ప గుర్తింపు పొందిన అతి కొద్ది కళాశాలల్లో ఒకటిగా నిలబడింది. జాతీయ, అంతర్జాతీయంగా విద్యా ప్రమాణాలు అందిస్తున్న సంస్థగా ఎదిగింది. ఈ ప్రతిష్టాత్మక అక్రిడిటేషన్ లెండి యొక్క విద్యా నైపుణ్యం, పరిశ్రమ-ఆధారిత పాఠ్యాంశాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, బలమైన ప్లేస్‌మెంట్ రికార్డు పట్ల నిబద్ధతకు నిదర్శనం. క్లిష్టమైన నాణ్యతా ప్రమాణాలను పాటించి మరియు వివిధ కోణాల్లో సాంకేతిక విద్య యొక్క నిరంతర అభివృద్ధిని ప్రదర్శించే స్వయంప్రతిపత్తి (అటానమస్) సంస్థలకు మాత్రమే టయర్-1 అక్రిడిటేషన్ ఇస్తారు. ఈ గుర్తింపుతో అటువంటి సంస్థల వరసలో లెండి నిలిచింది.

**-గుర్తింపుతో మరింత బాధ్యత పెరిగింది:**

లెండికి టయర్-1 అక్రెడిటేషన్ లభించిన సందర్భంగా సంస్థ చైర్మన్ పి. మధుసూదనరావు మాట్లాడుతూ ప్రపంచ అవకాశాల కోసం విద్యార్థులను శక్తివంతంగా తయారు చేయడంలో నాణ్యతా ప్రమాణాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఆ దిశగా ప్రయాణిస్తున్న తమ సంస్థకు వచ్చిన ఈ టయర్-1 గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని చెప్పారు. వైస్ చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబద్ధత గల అధ్యాపకులు, విద్యార్థులు చేస్తున్న ఆవిష్కరణా పూర్వక పరిశోధన, జాతి అవసరాలకు ధీటుగా నైతిక విలువలు, నాయకత్వ పటిమను పెంపొందించేలా కళాశాలలో విద్యాభ్యాసం, బోధన, దార్శనికతతో కూడిన నూతన విద్యా విధాన పద్ధతులును పాటించడం, విద్యాభ్యాసానంతరం ఉద్యోగావకాశాల కల్పన ఈ గుర్తింపునకు కారణమని పేర్కొన్నారు. సెక్రటరీ , కరస్పాండెంట్ కె. శివ రామ కృష్ణ కాడా లెండి కుటుంబానికి తమ కృతజ్ఞతను తెలియజేస్తూ ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా గల గొప్ప విద్యా అవకాశాలు, వివిధ ఉద్యోగ సంస్థల సహకారాలు, మెరుగైన ఫలితాలు వైపు సంస్థను తీసుకు వెళ్లగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ ఈ గుర్తింపు ఇంజనీరింగ్, టెక్నాలజీలో పరివర్తనాత్మక విద్యా పద్ధతులను అవలంబించేలా సంస్థ యొక్క సంకల్పాన్ని బలపరుస్తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులకు మరిన్ని సేవలు అందించే దిశగా సంస్థ ప్రయాణం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ గుర్తింపు పొందడానికి సహాయ పడిన అధ్యాపక బృందం, ఇతర సిబ్బంది, శ్రేయోభిలాషులు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలిపారు.

ఈనాడు
epaper.eenadu.net

# లెండి కళాశాలకు ఎన్‌బీఏ అక్రిడిటేషన్

**డెంకాడ, న్యూస్‌టుడే:** మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) నుంచి టైర్-1 అక్రిడిటేషన్ గుర్తింపు లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను ఆయన తెలియజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయంగా, అంతర్జాతీయంగా నాణ్యత విద్యాప్రమాణాలను పాటిస్తున్న సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంస్థ ఛైర్మన్ పి.మధుసూదనరావు, వైస్ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.హరిబాబు, విభాగాధిపతులు పాల్గొన్నారు.



పత్రాలు చూపిస్తున్న ప్రిన్సిపల్ రామారెడ్డి, యాజమాన్య ప్రతినిధులు

Date : 30/05/2025 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo : 04

విశాలాంధ్ర

# లెండికి ప్రతిష్టాత్మక టైర్-1 ఎన్.బి.ఏ అక్రిడిటేషన్



విశాలాంధ్ర - డెంకాడ: లెండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో గల మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ విభాగాలలోని ఇంజనీరింగ్ విద్యలో చూపించిన అత్యుత్తమ ప్రతిభకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఏ) నుండి ప్రతిష్టాత్మక టైర్-1 అక్రిడిటేషన్‌ను పొందడం జరిగిందని సంస్థ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. లెండి యొక్క విద్యా నైపుణ్యం, పరిశ్రమ-ఆధారిత పాఠ్యాంశాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన అధ్యా పకులు, బలమైన ప్లేస్‌మెంట్ రికార్డు పట్ల నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ పి.మధుసూదనరావు మాట్లాడుతూ తమ సంస్థకు వచ్చిన ఈ టైర్ 1 ఎన్‌బిఏ గుర్తింపు మరింత బాధ్యతను పెంచుతుందని చెప్పారు. ఈ గుర్తింపు పట్ల వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కె.శివ రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

Date: 30/05/2025, Edition: 100(Vizianagaram), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

# 'లెండి'కి టైర్-1 ఎన్‌బిఎ అక్రిడిటేషన్

ప్రజాశక్తి- డెంకాడ

లెండి ఇంజినీరింగ్ కళాశాలలో గల మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ విభాగాలలోని ఇంజినీరింగ్ విద్యలో చూపించిన అత్యుత్తమ ప్రతిభకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ) నుంచి ప్రతిష్టాత్మక టైర్-1 అక్రిడిటేషన్‌ను పొందినట్లు సంస్థ ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గుర్తింపు ద్వారా లెండి ఒక ముఖ్యమైన మైలురాయిని దాటి ఈ ప్రాంతంలోని టైర్-1 ఎన్‌బిఎ సాధించిన అతి కొద్ది ఇంజనీరింగ్ విద్యా సంస్థలలో ఒకటిగా ఎదిగి, జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రతిష్టాత్మక అక్రిడిటేషన్ లెండి యొక్క విద్యా నైపుణ్యం, పరిశ్రమ-ఆధారిత పాఠ్యాంశాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, బలమైన ప్లేస్‌మెంట్ రికార్డు పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. సంస్థ చైర్మన్ పి.మధుసూదనరావు మాట్లాడుతూ ఈ గుర్తింపుతో మరింత బాధ్యతను పెంచిందన్నారు.